APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 05-12-2024 | సంపుటి : 15 | సంచిక : 148 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## వారి సేవలు అజరామరం..

2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.






# వణికించిన భూకంపం



- తెలంగాణా, ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రకంపనలు
- 20 ఏళ్లలో తొలిసారిగా 5.3 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం
- ఏం జరుగుతుందో?తెలియక జనం ఒక్కసారిగా షాక్!పరిగెత్తిన నేపథ్యం
- భూకంపం ధాటికి వణికిపోయిన మేడారం సమ్మక్క సారలమ్మ గద్దె!
- లక్ష చెట్లు నేలకూలిన చోటే మళ్లీ భూకంపం.సరిగ్గా నాలుగునెలల్లో!
- హైదరాబాద్‌లోని బంజారా హిల్స్, జూబ్లీహిల్స్‌లో ప్రాంతాల్లో కూడా!
- గత 20 ఏళ్లలో తొలిసారిగా 5.3 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం

చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ -నీలగిరివార్త :

హైదరాబాద్, దక్షిణాది రాష్ట్రాల్లోని చాలాప్రాంతాలప్రజలను భూప్రకంపనలు నిద్రలేపాయి. రెండుసెకన్లపాటు కంపించిన భూమి అందర్నీ భయాందోళనకు గురి చేసింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా,ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రాల్లో ఈ భూప్రకంపనల ప్రభావం కన్పించింది ఉదయాన్నే తెలంగాణలో చాలా ప్రాంతాల్లో ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. ఒక్కసారిగా భవనాలు షేక్ అవ్వడం అందర్నీ భయపెట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ లో ఉదయాన్నే ఆఫీస్ కు వచ్చిన వాళ్లు ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో? తెలియక ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇలాంటి ప్రకంపనలు హైదరాబాద్, హన్మకొండ, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెంలో కనిపించాయి. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ, గుంటూరు ప్రాంతాల ప్రజలు కూడా ఈ భూ ప్రకంపనల ప్రభావాన్ని చూశారు. ఉదయం 7:27 గంటలకు తెలంగాణ లోని ములుగులో రిక్టర్ స్కేల్ పై 5.3 తీవ్రతతోభూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. దీని కారణంగానే తెలుగు రాష్ట్రాలు షేక్ అయినట్టు పేర్కొంది.

**భూకంపం ధాటికి వణికిపోయిన మేడారం**

ములుగు జిల్లాలోని మేడారంలోని సమ్మక్క-సారలమ్మ గద్దె వద్ద భూమి కంపించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం నమోదవ్వడంతో ఏజెన్సీ ప్రజలు భయాందోళనకు గురవు-తున్నారు. ములుగు జిల్లాలో వరుసగా ప్రకృతి వైపరిత్యాలు బయటకు వస్తున్నాయి. ఇటీవల ములుగు జిల్లాలో ఈదురుగాలుల బీభత్సం సృష్టించాయి. దాదాపు 50వేలకు పైగా చెట్లు నేల కూలాయి. వరదల సమయంలో పలు ఊర్లకు తెగిపోయిన సంబంధాలు తెగిపోయాయి.చాలా రోజుల పాటు ఇబ్బందుల పడ్డారు. ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. తెలంగాణలో 20ఏళ్లలో తొలిసారి భారీగా ప్రకంపనలు వచ్చాయన్నారు శాస్త్రవేత్తలు. ఈ క్రమంలోనే పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రం మేడారంలోని సమ్మక్క-సారలమ్మ గద్దె వద్ద సైతం భూమి కంపించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి.

**సరిగ్గా నాలుగు నెలల్లో!**

తెలంగాణలో భూకంపం ప్రకంపనలు రేపింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీశారు. గత 20ఏళ్లలో అతి పెద్ద భూకంపంగా నిపుణులు భావిస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం, తెలంగాణలోని ములుగు జిల్లాలో

మిగతా 2లో...

# అధికారంలోకి మళ్లీ వస్తాం!



- రాజీవ్ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం
- మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్ ఏడాది పాలనపై తీవ్ర విమర్శలతో వ్యాఖ్యలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ తల్లి విగ్రహం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన బుద్ధి కురచ బుద్ధి అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ మీద కోపంతో రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపాన్ని మార-ుస్తున్నారని విమర్శించారు. తన ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి విరమించుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. లేదంటే నాలుగేళ్ల తరువాత జరగాల్సిన కార్యక్రమం జరిగి తీర-ుతుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టిన స్థానంలో భవిష్యత్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని తేల్చి చెప్పారు. 2007లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేసిన కేటీఆర్.. తెలంగాణ సమాజం గొప్పతనానికి తెలంగాణ తల్లి నిదర్శనం అని పేర్కొన్నారు. కానీ, నేడు తెలంగాణ తల్లిని పేదరికానికి నిదర్శనంగా రేవంత్ రెడ్డి మార్చారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఆనావాళ్ళు రూపుమాపుతాననటం ఆయోదయోగ్యం కాదన్నారు. ఇందిరాగాంధీ ప్రతిష్టించిన భరతమాత రూపాన్ని వాజపేయి మార్చలేదని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. లేకీ వ్యక్తి, కురుస బుద్ధి కలిగిన వ్యక్తి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ట్యాంక్ బండ్‌పై ఎన్టీఆర్ పెట్టిన విగ్రహాల గురించి మాట్లాడే రేవంత్.. కేసీఆర్ పెట్టిన అంబేద్కర్ విగ్రహం గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నూతన సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్ కేసీఆర్ విజన్‌కు నిదర్శనం అని పేర్కొన్నారు. పరాజితుల చరిత్రను చెరిపే మూర?పు కుట్రకు రేవంత్ తెరతీశారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏమున్నది గర్వకారణం? అని ప్రశ్నించారు కెటిఆర్. రేవంత్ రెడ్డి సన్నాసి ముఖ్యమంత్రిగా నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. తప్పుడు కూతలు కూస్తోన్న రేవంత్ రెడ్డిని విడిచిపెట్టేది లేదని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు కేటీఆర్. రుణమాఫీ పాక్షికంగా మాత్రమే జరిగిందన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెబుతున్న దాని ప్రకారం రాష్ట్రంలో రూ. 11, 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై తీవ్ర విమర్శలతో వ్యాఖ్యలు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏమున్నది గర్వకారణం? అని ప్రశ్నించారు కెటిఆర్. రేవంత్ రెడ్డి సన్నాసి ముఖ్యమంత్రిగా నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. తప్పుడు కూతలు కూస్తోన్న రేవంత్ రెడ్డిని విడిచిపెట్టేది లేదని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు కేటీఆర్. రుణమాఫీ పాక్షికంగా మాత్రమే జరిగిందన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెబుతున్న దాని ప్రకారం రాష్ట్రంలో రూ. 11, 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. తెలంగాణ రైజింగ్ కాదు. రేవంత్ బ్రదర్స్ రైజింగ్ తెలంగాణ ఫాలింగ్ నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు భవిష్యత్‌లో రేవంత్ బ్రదర్స్ ఆస్తులు అదానీని దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీకే కళంకం తీసుకొచ్చారన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు దేవుళ్ళ మీద ఒట్లు తప్ప రేవంత్ చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ రైజింగ్ ఎట్లనో సీఎం రేవంత్ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కేసీఆర్ గాయం, కవిత అరెస్ట్ సహా.. ఏడాదిగా అనేక ఆటు పోట్లు ఎదుర్కొన్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఏడాది కాలంగా కేసులను సైతం తట్టుకుని నిలబడ్డామన్నారు. కాంగ్రెస్

మిగతా 2లో...

# హైదరాబాద్‌కు గూగుల్!

- మొట్టమొదటిసారి పెట్టుబడులు
- గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం



**నీలగిరివార్త - హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లో దేశంలోని మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (GSEC)ని నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది. ఏషియా పసిఫిక్ జోన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ ఇదే. ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్. ఇది అధునాతన భద్రత మరియు ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా పనిచేస్తుంది. దేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికీ భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో నిర్మిస్తోంది.ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్‌క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు వివిధ రాష్ట్రాలు పోటీ పడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో మరోసారి హైదరాబాద్ ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని అన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ గారి అధ్వర్యంలోని కంపెనీ

మిగతా 2లో...



# ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యం!

- ప్రగతిపథమే కాంగ్రెస్ ఎజెండా
- తొలి ఏడాదిలోనే 55,143 ఉద్యోగాలు భర్తీ
- బీసీల సంక్షేమం కోసమే కులగణన
- పెద్దపల్లి యువ వికాసం సభలో సీఎం రేవంత్

**నీలగిరివార్త - పెద్దపల్లి :**

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమైన నిరుద్యోగ సమస్య పరిష్కారం, రైతాంగానికి అండగా నిలవడం, మహిళలను ప్రగతి పథంలో నడిపించడమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివరించారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 55,143 ఉద్యోగ నియామకాలు పూర్తిచేసిన నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం - ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా అశేష జనవాహిని మధ్యన పెద్దపల్లిలో నిర్వహించిన యువ వికాసం సభలో ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో పాటు మంత్రి వర్గ సహచరులతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ వేదికగా.. TGPSC ద్వారా గ్రూప్ IV కేటగిరీ కింద కొత్తగా ఎంపికైన 8,084 మందికి, సింగరేణి సంస్థలో నియమితులైన వారికి ఉద్యోగ నియామక పత్రాలను లాంఛనంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించారు. పెద్దపల్లి జిల్లాలో

మిగతా 2లో...

# కాంగ్రెస్ పాలనలో దేవాలయలకు మహర్దశ

## మంత్రి కొండా సురేఖ.

**వరంగల్‌బ్యూరో - నీలగిరి వార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలను వైభవోపేతంగా తీర్చిదిద్దుతూనే, సామాన్య భక్తులకు దృష్టిలో పెట్టుకుని దేవాలయాల్లో కనీస సౌకర్యాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖగారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన %-% ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ సాధించిన వార్షిక ప్రగతి నివేదికను మంత్రి సురేఖ నేడు (డిసెంబర్ 4న) హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు.

2లో



గురువారం
05- 12- 2024



# కాంగ్రెస్ పాలనలో దేవాలయలకు మహర్దశ

**మంత్రి కొండా సురేఖ.**

వరంగల్‌బ్యూరో – నీలగిరి వార్త :
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలను వైభవోపేతంగా తీర్చిదిద్దుతూనే, సామాన్య భక్తులకు దృష్టిలో పెట్టుకుని దేవాలయాల్లో కనీస సౌకర్యాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖగారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన %-% ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ సాధించిన వార్షిక ప్రగతి నివేదికను మంత్రి సురేఖ నేడు (డిసెంబర్ 4న) హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. నేడు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన సుదర్శన, గణపతి, నవగ్రహ చండీ హెూమాల అనంతరం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి చేరుకున్న మంత్రి సురేఖకి వేదపండితులు ఆలయలాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, రీజనల్ జాయింగ్ కమిషనర్ రామకృష్ణారావు, అడిషనల్ కమిషనర్స్ జ్యోతి, కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్లు అంబుజ, లావణ్య, అంజానారెడ్డి, రామాంజనేయులు,సంధ్యారాణి, బాలాజి, రాష్ట్ర ఈవోల సంఘం అధక్షుడు నరేందర్, ఆలయ ఈవో శ్రీనివాస శర్మ, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక పనులను పూర్తి చేసేందుకుగాను కట్టుదిట్టంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తూ, దేవాలయాలను భక్తులకు సాంత్వనిచ్చే ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నదని తెలిపారు. సంవత్సర కాలంలో దేవాలయాల్లో పేరుకుపోయిన పెండిగింగ్ పనులను పూర్తి చేస్తూ, దేవాలయాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాలు, విశ్వాసాలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో ప్రధాన పండుగలైన సమ్మక్క, సారాలమ్మ జాతర, బోనాల జాతరను ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని మంత్రి తెలిపారు. తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతి గాంచిన సమ్మక్క–సారాలమ్మ జాతరను నిర్వహణకు గాను రూ.110.00 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఈ ఏడాది బోనాల నిర్వహణకు ప్రభుత్వం రూ. 20 కోట్లు వెచ్చింగా గత ఏడాది ప్రభుత్వం రూ. 15 వేల కోట్లను మాత్రమే వెచ్చించిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా దేవాదాయశాఖ కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా సామూహిక కార్తీకమాస దీపోత్సవాలను 2 నవంబర్ 2024 నుండి 1 డిసంబర్ 2024 వరకు ఈ వేడుకలను దేవాదాయ చేపట్టిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా ఉత్సవ కమిటీల ఏర్పాటుకు జీవో తేవడం జరిగింది. పండుగలు, జాతరల సందర్భాల్లో దేవాలయాల నిర్వహణ, భక్తులకు సౌకర్యాల కల్పన నిమిత్తం దేవాలయాల్లో 126 ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.
408 దేవాలయాలకు ట్రస్ట్ బోర్డులను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది" అని మంత్రి సురేఖ తెలిపారు.దశాబ్దాలుగా పెండింగ్ లో వున్న 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు ప్రభుత్వం గ్రేడ్-%×××% ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించి, వారి కలను నిజం చేసందని మంత్రి అన్నారు. ఈ సమయంలో వారు ఎంతో భావోద్వేగానికి గురైన తీరును తాను కళ్ళారా చూసానని తెలిపారు. అంతేకాకుండా 16 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత ఆలయ ఉద్యోగులందరికి బదిలీలు చేపట్టడంతో పాటు ప్రమోషన్లు కల్పించామని స్పష్టం చేశారు. భద్రాచలం,బాస ర మరియు అలంపూర్ జోగులాంబ దేవాలయాల్లో నదీ హారతి కార్యక్రమాన్ని దేదీప్యమానంగా చేపట్టామని మంత్రి తెలిపారు. దేవాదాయ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ఇందిరా మహిళా శక్తి గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని కుదర్చుకోవడం జరిగిందని తెలిపారు. పర్యాటక శాఖతో అనుసంధానమై 3 టెంపుల్ టూరిజం సర్క్యూట్‌లను తీర్చిదిద్దడం జరుగుతున్నదని మంత్రి స్పష్టం చేశారు. సిజిఎఫ్ నిధులతో రూ. 10.37 కోట్ల అంచనాలతో 25 పనులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల సౌకర్యాల నిమిత్తం ఐటి శాఖ ఆధ్వర్యంలో మీ సేవ, టి యాప్ ఫోలియో ద్వారా పలు సేవలను అందుబాటులోకి తెచ్చామని మంత్రి సురేఖ అన్నారు.దాదాపు రూ. 400 కోట్ల రూపాయలతో తో రాష్రంసొలోని ప్రముఖ దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో దేవాలయ అభివృద్ధి పనులతో పాటు భక్తుల సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశా–రు. వచ్చే బ్రహ్మోత్సవాల వరకు యాదాద్రి దేవాలయ విమాన గోపురం పనులు పూర్తి చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. దేశంలోనే ఎత్తైన స్వర్ణ గోపురంగా యాదాద్రి దేవాలయం ఖ్యాతిగాంచనుందని మంత్రి సురేఖ అన్నారు. వేములవాడ, భద్రాచలం ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ లతో కట్టుదిట్టంగా ముందుకుపోతున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. భక్తుల నమ్మకాలు, విశ్వసాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా దేవాలయాలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# ప్రజల ఆకాంక్షలే ప్రభుత్వ లక్ష్యం!

**మొదటిపేజీ తరువాయి..**

దాదాపు 1035 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు.?? %వానెఅశ్రీశ్రీంఖఅఱజవతీంఙ్ఎ% తో కలిసి పని చేయడానికి సంబంధించి 7 ఏజెన్సీలతో ఇదే వేదికగా ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందాలు కుదిరాయి. అలాగే, అత్యంత కీలకమైన Digital Employment Exchange of Telangana (DEET) ఏర్పాటును ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. అలాగే CM Cup –2024 ట్రోఫీని ఆవిష్కరించారు. అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి గారు ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. గడిచిన పదేండ్లలో అభివృద్ధికి నోచుకోని ఎన్నో కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఉండగా, కోటి మందిని చేర్చి ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసేవరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగ ఉపాధి సాధన కోసం జరిగిన నేపథ్యంలోనే అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే శాఖల వారిగా మొత్తం 55,143 ఉద్యోగ నియామకాలు చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు నెలకొల్పిన విషయాన్ని వివరించారు. ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందాలని, బీసీలకు సరైన వాటా దక్కాలన్న ఉద్దేశంతోనే కులగణన చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదల బిడ్డల చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్న ఉద్దేశంతోనే పదేళ్లుగా పెంచని డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని గుర్తుచేశారు. కరీంనగర్ జిల్లా శాతవాహన యూనివర్సిటీకి ఒక ఇంజనీరింగ్, ఒక లా కాలేజీ మంజూరు చేస్తామని చెప్పారు. పెద్దపల్లిలో సాగునీటి ప్రాజెక్టు, రామగుండంలో విద్యుత్ ప్రాజెక్టు సాధించడం ప్రజా విజయంగా అభివర్ణించారు. కాళేశ్వరం నుంచి చుక్కనీరు వినియోగించకుండా రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి చరిత్ర రికార్డు సాధించాం. ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు సన్నాలకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామన్నారు.

# వారి సేవలు అజరామరం..

- తిర్యాని జంట హత్యలతో భూమయ్య, కిష్టా గౌడ్ లకు 1975లో ఉరిశిక్ష..
- అడవి నేత్రం బిరుదును సొంతం చేసుకున్న మారు మాస్టర్ సేవలు మరువలేనివి..
- వారు అధికారులు కాదు మానవతా మూర్తులు, ఆదివాసీల ఆత్మబంధువు స్వర్గీయ ఎన్టీఆర్.



ఎన్టీఆర్ ప్రారంభించిన నాటి సబ్ స్టేషన్ బస చేసిన గృహం వద్ద గ్రామస్తులు..



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటే అందరికి గుర్తుకు వచ్చేది పచ్చని అడవి తల్లితో పాటుగా విభిన్నమైన గిరిజన సంస్కృతులు వారి సంప్రదాయాలు. ఎవరికి ఎలాంటి హానీ తలపెట్టని మనస్తత్వం, చెట్లను, మట్టిని, గోదావరి నది జలాలను తమ ఆరాధ్య దైవంగా కొలుస్తూ నియమనిష్టలతో పూజలు చేస్తూ వన్యప్రాణులను ప్రేమించే గిరిజనుల గుండెల్లో గూడు కట్టుకున్న ఐదు దశాబ్దాల జ్ఞాపకాలు. పోరాటాలు ఉద్యమాలు ఊపిరి పోసుకునే నేపథ్యంలోనే పసి పిల్లలకు విద్య దానం చేసిన గురువులు, వార్డెన్ లు ఉన్నత స్థాయి అధికారులైన సబ్ కలెక్టర్ నుంచి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వరకు తమ గుండెల్లో పదిలంగా ఉన్నారని చెప్తున్న మాజీ పోస్ట్ మెన్ మాడవి నాగేశ్వర్, మాజీ ఉపాధ్యాయుడు ఆడే తానుల మదిలోని మాటలను నీలగిరి వార్త అనిల్ భగత్ అందిస్తున్న ప్రత్యేక కథనం..

**నీలగిరి వార్త ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**

అసిఫాబాద్, భీమారం ఆశ్రమ పాఠశాలల్లో చదువుకున్న మాజీ పోస్ట్ మెన్ మాడవి నాగేశ్వర్ 70, మాజీ ఉపాధ్యాయుడు ఆడే తానులు 65 ఉద్యోగ విరమణ అనంతరం స్వగ్రామమైన గిన్నెధరిలో నివసిస్తున్నారు. గడిచిన యాభై ఏళ్లలో గిరిజనుల కోసం ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, కనీస సదుపాయాలు, తమ ఊరు చరిత్ర గురించి అలాగే మాజీ ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల గురించి వారు చెప్పిన మాటలు వింటే ఎవరికైనా ఆశ్చర్యం కలిగిస్తోంది. వారి ఇరువురి మాటల్లో సరిగ్గా యాభై ఏళ్ళ క్రితం ఫ్యూడల్ వ్యవస్థ కోరలు చాచిన రోజులాట అవి. ప్రస్తుత అసిఫాబాద్ జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్లు దూరంలో ఉన్న తిర్యాని మండలం గిన్నెధరిలో 1970 భూస్వామి లచ్చు పటేల్ అలాగే సమీప పెరకపల్లి గ్రామం (తేలండి)కి చెందిన బొడకుంటి మల్లయ్యల జంట హత్యలు ఉమ్మడి రాష్ట్రంలో నాడు సంచలనం సృష్టించాయి. కౌటగాం ప్రాంతం వద్ద అంబరావు అనే రైతుకు చెందిన భూములను స్థానిక భూస్వామి అక్రమించాడని కమ్యూనిస్టు నాయకులైన వెలమ సామాజికవర్గానికి చెందిన గోపాల్ రావు, జంగం సామాజికవర్గానికి చెందిన కొనుగంటి భూమయ్య, సమీప గ్రామస్థుడైన గున్నాల కిష్టా గౌడ్ లకు అంబరావు తన సమస్య చెప్పుకోవడంతో తెల్లవారుజామున పోలీస్ పటేల్ అయిన భూస్వామి లచ్చు పటేల్ ను తుపాకీతో కాల్చి చంపారు. అటుపిమ్మట బొడకుంటి మల్లయ్యను కత్తులతో నరికి చంపినట్లు తెలిపారు. ఈ జంట హత్యలకు సంబంధించి భూమయ్య, కిష్టా గౌడ్ లకు ఉరిశిక్షలు, అంబరావుకు యావజ్జీవ కారాగార శిక్షలు విధించడం జరిగింది. ఉరిశిక్షను నిలిపివేయాలని కోరుతూ ప్రజా సంఘాలు, ప్రభుత్వ వ్యతిరేక శక్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేసిన నిరసనలు కోర్టు స్టేలతో వాయిదా పడుతూ చివరకు ఎమర్జెన్సీ సమయంలో డిసెంబర్ 1. 1975లో ముషీరాబాద్ జైల్లో ఆవరణలో (ప్రస్తుత గాంధీ ఆసుపత్రి స్థలంలో) ఉరిశిక్ష అమలు జరిపి అక్కడే పూడ్చివేసారు. జైలు శిక్షణ పూర్తి కాలం అనుభవించిన అంబరావు వృద్ధాప్యంలో విడుదలైన కొద్దీ రోజుల్లోనే తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. కమ్యూనిస్ట్ నాయకుడు గోపాల్ రావు గురించి మాత్రం సమాచారం లభించలేదు. భూమయ్య మరణానంతరం అయిన భార్య కుమారుడి పరిస్థితి దయనీయంగా మారిందని జగిత్యాల జిల్లాలో నివసిస్తున్నట్లు తెలిపారు.

## అడవి నేత్రం బిరుదును సొంతం చేసుకున్న మారు మాస్టర్ సేవలు మరువలేవి.

ఆత్రం రాము, మర్సకొల రాము, నైతం సోము, మారు మాస్టర్, సోంజి మాస్టర్ వంటి గిరిజన గురువులు ఆదివాసీ విద్యార్థులకు అక్షరాలు పాఠం నేర్పిన తీరు ఎన్నటికీ మర–వలేనిది అని అన్నారు. వారి ప్రోద్భలంతో వెయ్యిలది మంది విద్యార్థులు గ్రామాల నుంచి అసిఫాబాద్, భీమారం ఆశ్రమ పాఠశాలలో చేరడం వార్డెన్ వసంత రావు, కిషన్ రావుల పుణ్యమా అని తము పాఠశాల విద్య పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఇంద్రవేల్లి బహిరంగ సభలో మాట్లాడుతూ మారు మాస్టర్, సిడం అర్జు మాస్టర్ గురించి అలాగే పలువురి గురించి ప్రస్తావించడం తమకు ఆనందంగా ఉందని అన్నారు. ఆదివాసీల చరిత్రకు అక్షర రూపం అందించిన సోమపల్లి మాడవి దాము, బెల్లంపల్లికి చెందిన అబ్దుల్ మాజిద్ (కొత్తగూడెం ) లను ఎంతగానో గుర్తుచేశారు. జోడై ఘాట్ లోనే కొమురం భీం మ్యూజియం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని కానీ అక్కడ చాలామంది గిరిజన వీరుల పేర్లు లేకపోవడం బాధ పెడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాలతో అధికారులు పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు. అసిఫాబాద్ కేంద్రంలో నివసిస్తున్న మారు మాస్టర్ కుమారుడు మాజీ టీచర్ అర్జు మాస్టర్ సేవలను ప్రభుత్వంతో పాటుగా పరిశోధకులు ఉపయోగించుకోవాలని రేపటి తరాలకు అందించాలని కోరుతూ అందుకు పాత్రికేయులు సహకారాన్ని అందించాలని అన్నారు.

## వారు అధికారులు కాదు మానవతామూర్తులు, ఆదివాసీల ఆత్మబంధువు స్వర్గీయ ఎన్టీఆర్..

ఆదివాసీ గ్రామాల్లో అలజడి సృష్టించిన ఘటనాల నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు గిరిజన పర్యటించి బస చేయడం తెలుగు రాష్ట్రాల రాజకీయ చరిత్రలో అదే మొదటిసారి. ముఖ్యమంత్రి హెూదాలో గిన్నెధరి గ్రామానికి వచ్చిన ఎన్టీఆర్ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించారు. అనంతరం మారు మాస్టర్ గృహంలో భోజనం చేసి రాత్రి బస చేసి గిరిజన యువత నక్సలిజం వైపు ఎందుకు వెళుతుందని గిరిజన పేదలు అలాగె పలువురు అధికారులతో మాట్లాడారు. అప్పటి అధికారులైన కలెక్టర్ సి.వి.ఎస్.కె. శర్మ, సబ్ కలెక్టర్ ఎం.పి.వి శాస్త్రి, పిఓ పి.వి. రమేష్, డి.ఆర్.డి.ఓ. బాల సుబ్రహ్మణ్యం, డిజిపి దొర లాంటి అధికారులు కనీస సౌకర్యాలు లేకపోవడం, చదువు మధ్యలో డ్రాప్ ఔట్ కావడం, చదువుకున్న విద్యార్థులకు ఉపాది, ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వంటి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతం అంటూ అధికారులు చెబుతున్నా వినకుండా తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నడక సాగిస్తు గ్రామాన్ని చుట్టివచ్చి నన్ను ఎవ్వరు ఏమి చెయ్యరు బ్రేధర్ నా ప్రతీ అడుగు ప్రజల కోసం తప్ప పదవుల కోసం కాదు అంటూ తేల్చిచెప్పారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజలోకి వచ్చిన ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్న అది సంచలనంగా నిలిచేది. గిరిజనులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించాలని ప్రత్యేక జిఓ పాస్ చేసి 1000 ఉద్యోగాలను ప్రకటించడం అప్పుడు ఆదివాసీ లంబాడీ రెండు తెగల నుండి కేవలం నాలుగు వందల మంది ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం తదుపరి పెద్ద సంఖ్యలో అవకాశాలు అందుకోవడం జరిగిందని పెద్ద సంఖ్యలో ఆదివాసీలు హైదరాబాద్ నగరంలో స్థిరపడ్డారని, ఆదివాసీల ఆత్మబంధువు అన్నగారు స్వర్గీయ ఎన్టీఆర్ అంటూ గౌరవంగా చెప్పారు.





# వణికించిన భూకంపం

**మొదటిపేజీ తరువాయి..**

5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీని ప్రకంపనలు హైదరాబాద్ వరకు కూడా కనిపించాయి. అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఉదయం 7:27 గంటలకు భూకంపం సంభవించింది. దీని కేంద్రం భూమి నుండి 40 కిలోమీటర్ల లోతులో ఉంది.

**తెలంగాణా,ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో ప్రకంపనలు**

ఈ భూకంపం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,ఛ–త్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా సంభవించింది. ప్రస్తుతం, ఈ బలమైన భూకంపం కారణంగా ఎటువంటి ప్రాణనష్టం లేదా పెద్ద నష్టం జరిగినట్లు ఎటువంటి సమాచారం వెలుగులోకి రాలేదు. అధికారులు పరిస్థితిని అంచనా వేస్తున్నారు, నిపుణులు భూకంపాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రద్దీగా ఉండే లేదా సురక్షితంగా లేని భవనాలకు దూరంగా ఉండాలని స్థానికులకు సూచించారు.

**గత 20 ఏళ్లలో తొలిసారిగా**

భూకంపం తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు తమ ప్రాణాల్ని కాపాడుకునేందుకు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొంత సేపు భూమి కంపించిందని స్థానికులు చెబుతున్నారు. షాక్‌కు గురై కుర్చీలపై కూర–్చున్న పలువురు కింద పడిపోయారు. ములుగు జిల్లా మేడారం ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు సమాచారం. మేడారంలో 4 సెప్టెంబర్ 2024న సుమారు లక్ష చెట్లు నేలకూలాయి. ఇప్పుడు సరిగ్గా నాలుగునెలల తర్వాత అదే ప్రాంతం లో భూకంపం సంభవించింది. భూకంపానికి సంబంధించి ప్రజలు సోషల్ మీడియాలో అనేక పోస్ట్‌లు కూడా చేశారు. గత 20 ఏళ్లలో తొలిసారిగా 5.3 తీవ్రతతో అత్యంత శక్తివంతమైన భూకంపం తెలంగాణను తాకింది. తెలంగాణతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం,జగ్గయ్యపేట, మణుగూరు, గోదావరి ఖని, భూపాలపల్లి, చర్ల, చింతకాని, భద్రాచలం, విజయవాడ, జగ్గయ్యపేట తిర–ువూరు, మంగళగిరి, చెన్నూరు, జైపూర్ మండలం, మంచిర్యాల, గంపలగూడెం పరిసర ప్రాంతాల్లో 2 సెకన్లపాటు స్వల్పంగా భూమి కంపించింది. దీంతో ప్రజలు భయపడి ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు.




**హైదరాబాద్‌లో కూడా!**

మరోవైపు హైదరాబాద్‌లోని బంజారా హిల్స్, జూబ్లీహిల్స్‌లో కూడా భూప్రకంపనలు వచ్చాయి. అటు నందిగామలో 7 సెకన్ల పాటు భూమి కంపించగా గుడివాడలో రెండు సెకన్లపాటు భూమి కంపించింది. సుమారు ఉదయం 7.20 నుంచి 7.26 మధ్య పలుసార్లు భూ ప్రకంపనలు వచ్చాయి. అత్యధికంగా ములుగు జిల్లా మేడారం కేంద్రంగా రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. గోదావరి రివర్ బెడ్‌లోకూడా ఎక్కువగా ప్రకంపనలు వచ్చినట్టు గుర్తించారు.కాగా, తెలంగాణలో 20ఏళ్లలో తొలిసారి భారీగా ప్రకంపనలు రావడం గమనార్హం.

# హైదరాబాద్‌కు గూగుల్!

**మొదటిపేజీ తరువాయి..**

ప్రతినిధి బృందం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన 5 టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.



printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

# హరీష్ రావును కాంగ్రెస్ నాయకులు రాజకీయంగా ఎదురుకోలేక ప్రభుత్వం అక్రమ కేసును తీవ్రంగా కండిస్తున్న పట్టణ కమిటీ

### ప్రజల మనిషి హరిష్ రావు కేసులకు భయపడే నాయకుడు కాదు

### బి ఆర్ ఎస్ మెదక్ పట్టణ కన్వీనర్ 5వార్డు కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: డిసెంబర్ 04:



రైతులకు ఇచ్చిన రుణమాఫీని రైతుభరసాను ఇవ్వకుండా మాట తప్పిన ప్రభుత్వ ప్రజా వ్యతరేక విధానాలను చీల్చి చెండాతున్న హరిష్ రావును ప్రజల పక్షాన మాట్లాడకుండా ఉండడానికె అక్రమ కేసులు వేసి జెయిలో పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు చూస్తున్నారని కాంగ్రెస్ నాయకుల ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలే హరీష్ రావును కాపాడుకుంటారని మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు అన్నారు. అక్రమ కేసును బి ఆర్ ఎస్ పట్టణ కమిటీ తీవ్రంగా కండి స్తున్నామని మెదక్ పట్టణం, నియోజక వర్గం,నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు,నిరసనలు చేస్తామని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే గద్దె దిగి మాట్లాడే దమ్ము ధైర్యం ఉన్న మొగోళ్ళు అయితే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకులు,కార్యకర్తలు, ప్రజల దగ్గరికి మీరు రండి అప్పుడే మీ దమ్ము ధైర్యం ఏముందో చూసుకుందాం. అంటూ తెలంగాణ రాష్ట్రం లోని నియోజకవర్గాల ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులపై మండిపడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు గమనించి నట్లయితే మీరు ప్రజలకు రాగలరు. లేదా మీ తీవ్రతను మేం చూసుకుందామని ప్రజలే బుద్ధి చెప్తామని ప్రజల వద్దకు రమ్మని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడు తున్నారు.

# వెంకన్న సన్నిధిలో ఘనంగా సుదర్శన హెూమం



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని లోక కళ్యాణార్థం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం లో బుధవారం వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకం , మూల మూర్తులకు ప్రత్యేక అలంకరణ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారికి అలంకరణలు నిర్వహించినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణం కోసం సుదర్శన హెూమం ను ఆలయ ప్రధాన అర్చకులు ముడంబై వేంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు భక్తుల సమక్షంలో నిర్వహించారు.

# విరాజ్ చిల్డ్రన్స్ క్లినిక్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 4):

హయత్ నగర్ డివిజన్‌లోని సుబ్రహ్మణ్యం కాలనీ, స్మార్ట్ పాయింట్ వెనక డాక్టర్ సోని క్రాంతికుమార్ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విరాజ్ చిల్డ్రన్స్ క్లినిక్ ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే వారి ఆదరణ పొందగలరని ..ఆ దిశగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు కృషి చేయాలని సూచించారు. చిన్న పిల్లల వైద్యానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విరాజ్ క్లినిక్ అన్ని విధాలుగా సక్సెస్ కావాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, సీనియర్ నాయకులు గంగాని శ్రీను, అరుణ్, కాలనీ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ చత్రునాయక్

నీలగిలి వార్త గరిడేపల్లి



మండల పరిధిలో బుధవారం ఎన్ ఏ ఎస్ పరీక్షను మండల విద్యాధికారి పానుగోతుఛత్రు నాయక్ ప్రారంభించి పరిశీలించారు మండలం లో ఎంపిక కాబడిన ప్రాథమిక పాఠశాలలు గరిడేపల్లి, గుండాల మిట్ట, రాయినిగూడెం పాఠశాలల్లో పరిశీలించి పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీల కుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఉన్నత పాఠశాల రాయిని గూడెం లో మధ్యాహ్న భోజనాలు పరిశీలించి తగుచూచనలు చేశారు, వంట పాత్రలను పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించనైనది. ఎన్ ఏ ఎస్ పరీక్ష పరిశీలకులుగా పాషా, సి.హెచ్ .వెంకటేశ్వర్లు, ఆర్. సురేందర్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హైమావతి, రవి నాయక్, పద్మ, సిఆర్పిలు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుల దురహంకార హత్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం: ఎస్ఎఫ్ఐ



అబ్దుల్లా పూర్ మెట్ నీలగిరి వార్త (డిసెంబర్ 4):

ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో కులంతార వివాహం చేసుకున్న నేపథ్యంలో కానిస్టేబుల్ నాగమణిని నరికి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ,ఉపాధ్యక్షులు గుండె శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంకా కుల వివక్షతో మనుషులను మనిషే చంపుకోవడం సిగ్గు చేటు అని, కులాన్ని సృష్టించింది మానవుడే అని,ఈ సమాజం మరిచిపోతుందని యువత అజ్ఞానంలో ఉండటమే అని ఆయన అన్నారు.

ఇలాంటి అజ్ఞానులను చైతన్యం చేయాలని కులదురహం కారంతో విర్రవిగే వారిని సోంత అక్కను కులాంతర వివాహం కారణంగా చంపిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రెసిడెంట్ ప్రణయ్ నాయకులు వరుణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు ఏర్పాటు చేయాలి

### సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



రాష్ట్రంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 2(హెచ్ ) ప్రకారం అధికార యంత్రంగం సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అందులో పౌర సమాచార అధికారుల పేర్లు మార్పులు-చేర్పులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.రాష్ట్రములో సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4(1)బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 17 అంశాల స్వచ్ఛంద సమాచారం వెల్లడించేలా చేయాలి. రాష్ట్రములో వున్నా జిల్లాలో స.హ. చట్టం 2005 ఆర్ టీ ఐ జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలో ఇద్దరు ఆర్ టీ ఐ కార్యకర్తలను సభ్యులుగా నియమిం చాలి. రాష్ట్రములో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు స.హ చట్టం 2005 పై 3 నెలలకు ఒకసారి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని స.హ. చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్ తెలిపారు.సలహాలు సూచనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9885122005.

# వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం



### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడడం లేదు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం పీఏ పల్లి మోడల్ స్కూల్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో అడిగి తెలుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది అని అన్నారు.ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,యువజన విభాగం కొండమల్లెపల్లి మండల అధ్యక్షుడు రమావత్ తులిసి రామ్,ఇలియస్ పటేల్,వాడిత్య బాలు,జమిర్ బాబా, పగిడిమర్రి నాగరాజు,మైనంపల్లి ప్రవీణ్, జానీ, గుండాల వెంకట్,జగన్,తదితరులు ఉన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాల నిర్వహించాలి




### మహాసభల ముగింపు సభలో వీరయ్య

నీలగిరి వార్త / డిసెంబర్ 4 నల్గొండ జిల్లా ప్రతినిధి శంకర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య కోరారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన సిపిఎం 21వ జిల్లా మహాసభలు ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయా ప్రయోజనాలకు పాకులాడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాడని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు మూసి, హైడ్రా తెర పైకి తీసుకొచ్చారని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలను ఎండగట్టేందుకు క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఉద్యమాలతోనే పార్టీ నిర్మాణం బలోపేతం అవుతుందని చెప్పారు. ప్రజల ప్రతి సమస్యపై పార్టీ స్పందిస్తుందని ఆ విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యకర్తలు నిబద్ధతతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. అనంతరం 41 మంది తో కమిటీ ని నియమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, పోతేనేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, కందల ప్రమీల, డబ్బికార్ మల్లేష్, సయ్యద్ హషం, బండ శ్రీశేలం, పాలడగు నాగార్జున, ప్రభావతి, లక్ష్మీ నారాయణ, కూన్ రెడ్డి నాగిరెడ్డి,నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, బందనకంటి ద్రోణాచారి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అరునర్తి వెంకటరమణను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 04:

మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అరునార్తి.వెంకట రమణ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు,ఈ విషయం తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ పట్టణంలోని వెంకటరమణ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వీరి వెంట మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి జగపతి, ఆరెళ్ళ. మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,కో కన్వీనర్లు గడ్డమీది.కృష్ణ గౌడ్, లింగ రెడ్డి,నాయకులు శ్రీకాంత్ ఉన్నారు.

# హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు మెదక్ జిల్లా నుండి మహిళా కబడ్డీ క్రీడా కారులను ఎంపిక



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 04:

మెదక్ మండల పరిధిలోని మాచవరం కల్పవన్ వెంచర్ మైదానంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టును కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలోని నలుమూలల నుండి, కళాశాలలు,పాఠశాలల విద్యార్థినులు బుదవారం ఎంపిక చేశారు.మెదక్ జిల్లా క్రీడల అసోసియేషన్ అధ్యక్షులు మదుసూదన్ రెడ్డి,అసోసియేషన్ సెక్రటరీ రమేష్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది మహిళా కబడ్డీ క్రీడా కారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఇక్కడ ఎంపికైన మహిళా కబడ్డీ జట్టును ఈ నెల 07 నుంచి 10 వ తేదిల్లో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయిక్రీడలకు పంపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి రవి, సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి కాలువ పనుల పరిశీలన





హయత్ నగర్ నీలగిరి వార్త ( డిసెంబర్ 4):

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ లో స్థానిక కార్పొరేట్ కళ్ళెం నవజీవన్ రెడ్డి, అధికారులతో కలిసి పర్యటించి, కాలనీ లో జరుగుతున్న వరద నీటి కాలువ పనులను బుధవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో డీఈ దామోదర్, ఏఈ హేము నాయక్, బిజెపి సీనియర్ నాయకులు గంగాని శ్రీను, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నకిరేకంటి భాస్కర్

నీలగిరి వార్త /డిసెంబర్ 4నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



మిర్యాలగూడ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నకిరేకంటి భాస్కర్ ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికలో నాకు సపోర్ట్ గా నిలిచి నన్ను గెలిపించిన యువజన కాంగ్రెస్ నాయకులకి, నా గెలుపు కోసం నిరంతరం నాకు సహకరించిన నల్లగొండ యం పి కుందూరు రఘువీర్ కి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి, యన్ ఐ యస్ యు బృందానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకి, మరియు నా మిత్రులకి, శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల టీచర్స్ ఓటరు తుది జాబితా డిసెంబర్ 30 న విడుదల

### అఖిలపక్ష రాజకీయ నాయకులతో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజశేఖర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాజేశ్వర్ వేములవాడ ఆర్డీఓ సమావేశాన్ని నిర్వహించినారు ఇట్టి సమావేశం లో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల టీచర్స్ ఓటరు నమోదు గడువు ఈ నెల 9 న ముగిస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదైన వారి తుది జాబితా ఈనెల 30 న ప్రకటించబడునన్నారు అర్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టభద్రులను,టీచర్స్ ను ఆర్డీఓ కోరారు స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు ఫామ్ 6,7,8, ల ద్వార ఓటరుగా నమోదు చేర్పులు మార్పులు చేసుకోవచ్చు నన్నారు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6 న ప్రకటించడం జరుగునని ఆర్డీఓ తెలిపారు పై సమావేశమునకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్నారపు శ్రీనివాస్ కాంగ్రెస్ పోలాస నరేందర్ బిఆర్ఎస్ పిస్నింటి హన్మాండ్లు బిజెపి సిహెచ్ రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రపంచ వన్యప్రాణీ దినోత్సవం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రతీ ఒక్కరు అటవీ ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడంతో పాటు, మొక్కలను నాటి సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు లో భాగంగా, ప్రపంచ వన్యప్రాణీ దినోత్సవం సందర్భంగా మాచారెడ్డి రిజర్వ్ ఫారెస్ట్, చుక్కాపూర్ యందు "వనదర్శిణి" కార్యక్రమం ను మాచారెడ్డి హైస్కూల్ విద్యార్థులతో మాచారెడ్డి రేంజ్ పరిధిలో లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగిస్తూ, అటవీ ప్రాముఖ్యత గురించి విద్యార్థి దశ నుండి తెలుసుకోవడంతో పాటు ప్రతీ విద్యార్థి ఒక్కో మొక్కను నాటి సంరక్షించుకోవాలని తెలిపారు. ప్రత్యక్షంగా నేర్చుకొన్న విషయాలను తోటి విద్యార్థులకు వివరించాలని తెలిపారు. పర్యావరణ సమతుల్యం కావడానికి అడవుల పెంపకం అవసరమని తెలిపారు. అడవుల ప్రాముఖ్యత, గ్రహాలు, జీవరాసుల పై విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉత్సాహంగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, సంపద వంటి అంశాలపై



వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.
జిల్లా అటవీ అధికారిణి భోగ నిఖిత మాట్లాడుతూ, ఆహారపు గొలుసు సరిగా ఉండాలంటే వృక్షాలు, వన్యప్రాణి ఎంతో అవసరమని అన్నారు. అడవిలో మంటలు చెలరేగకుండ అటవీ సంపదను కాపాడేందుకు సిబ్బంది పలు జాగ్రత్తలు తీసుకోవడం, అప్రమత్తంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల వారికి అటవీ సంపదను అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడంతో పాటు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపశమన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణపై అవగాహన కలిగి ఉండాలని, భావి తరాల వారికి సమతుల్య వాతావరణం అందించేందుకు పూర్వీకులు మొక్కలు నాటి సంరక్షించేవారని తెలిపారు.
రేంజ్ ఆఫీసర్ దివ్య మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్బంగా వనదర్శిణి కార్యక్రమాన్ని విద్యార్థులచే నిర్వహిస్తున్నామని, మొక్కల పెంపకం, వన్య ప్రాణుల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ సంవత్సరం ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం వ్యాసరచన, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రం కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ గోపి బాబు, మచారెడ్డి, కామారెడ్డి అటవీ సిబ్బంది, స్కూల్ టీచర్లు, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నడకతో పనుల నాణ్యత పరివేక్షించిన ఎమ్మెల్యే వివేక్..

- జనసేన పోరాటంతో జనాలకు మేలు..
- గుత్తా దారులకు అధికారుల అండ..
- ఎమ్మెల్యే మెప్పు కోసం విలేకరి తంటా, ఏకంగా పోలీస్ వాహనంలో....





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి బుధవారం మందమర్రి, క్యాతన్ పల్లి మున్సిపాలిటీలల్లో జరుగుతున్న పనులను పరివేక్షించారు. ఉదయం నడకలో భాగంగా మందమర్రి మున్సిపాలిటీల్లో జరుగుతున్న పనుల పరివేక్షణలో స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పై అసహనం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో చేపట్టిన రోడ్డులు, డ్రైన్ ల నిర్మాణా లలో ఎక్కడ చూసినా నాసిరకం ఇసుక వాడటం నామమాత్రంగా గోదావరి ఇసుక ట్రిప్పులను సైట్ వద్ద ప్రదర్శనకు ఏర్పాటు చేయడం కనిపిస్తుంది. పనుల్లో నాణ్యత లోపం కనిపించడం, నిర్మాణమైన పనులకు వాటర్ క్యూరింగ్ లేకపోవడం, పూర్తి స్థాయిలో అధికారుల పరివేక్షణ లేకపోవడం, పట్టణ ప్రజల అవసరాలను మరచిపోయి గుత్తా దారుల పట్ల అతి ఉత్సహం విశ్వాసం ప్రదర్శించడం ఆనవాయితీగా కనిపిస్తుంది. మరోవైపు అత్యంత ప్రమాదకరమైన బెల్ట్ రహదారికి ఆనుకొని సుమారు 800 మీటర్లకు పైగా నిర్మించనున్న రెండు కోట్లు రూపాయల డ్రైన్ నిర్మాణంలో మున్సిపల్ కమిషనర్ అతి ఉత్సహం కారణంగా కనీస నిబంధనలను పాటించకపోవడం జరిగింది. ఈ క్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాయ రమేష్ ఉద్యమంతో నిబంధనలు పాటించవలసిన అవసరం ఏర్పడింది. సమస్యలను ఎమ్మెల్యే వివేక్ దృష్టికి రమేష్ తీసుకవెళ్లిన సందర్భంలో వివేక్ సానుకూలంగా స్పందించారు. వెంటనే కమిషనర్ వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే ప్రశ్నించగా పొంతన లేని సమాధానం ఇవ్వడం నాణ్యమైన ఇసుక వాడుతున్నట్టు అబద్ధం చెప్పడం జరిగింది. ప్రజల అవసరాలకు అనుగుణంగా చేస్తున్న పనుల్లో నాణ్యత ముఖ్యం అని కమిషనర్ పట్ల అసహనం వ్యక్తం చేయడం జరిగింది. క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రైల్వే వంతెన పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సామాజిక సేవకుడు మందమర్రి మార్కెట్ వ్యాపార వర్తక సంఘం అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారి తమ్మిశెట్టి విజయ్ కుమార్ గృహాన్ని సందర్శించారు. అనంతరం మండలంలో వివిధ కారణాల రీత్యా మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. కనీసం పోలీస్ బందోబస్తును ఇష్టపడని ఎమ్మెల్యే వివేక్ మెప్పు కోసం ఓ విలేకరి తంటా పడటం విశేషం. గతంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లల ఓదెలు, బాల్క సుమన్ ల అనుచరుడు ఎమ్మెల్యే వివేక్ దృష్టిని ఆకర్షించేందుకు ఏకంగా పోలీస్ వాహనంలో కూర్చొని వెళ్లడం పట్ల స్థానిక విలేకరులతో పాటుగా పలువురు ప్రజలు అపహాస్యంగా మాట్లాడుకుంటున్నారు.

# కళాకారులు తెలంగాణ ఉద్యమ రథ చక్రాలు



### డిసెంబర్ 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కళాకారులు ఆత్మ గౌరవ సదస్సు జయప్రదం చేయండి

### యెల్లా పొశెట్టి తెలంగాణ రాష్ట్ర కళాకారుల కన్వీనర్.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

భారతదేశంలోనే ఎన్నో ప్రత్యేకతలు తెలంగాణ ప్రాంతం పరాయి వాళ్ళ పాలనలో తన ఉనికిని మన భాష యాస సాహిత్య సాంస్కృతి కళలు మసిభారిపోయినాయని ఎన్న అవమానాలకు గురి అయినప్పటికి మన ప్రాంతాన్ని మనమే పాలించుకుంటే యే తప్ప ఈ సమస్యలకు పరిష్కారం లేదని ఎందర మహా వ్యక్తులు కళాకారులు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నడుం బిగించి ఉద్యమబాట పట్టారని తెలంగాణ రాష్ట్ర కళాకారుల కన్వీనర్ యెల్ల పోశెట్టి అన్నారు.బుదవారం నాడు హుస్నాబాద్ పట్టణం లోని వి.ఎల్.రెడ్డి పంక్షన్ హాల్లో జరిగిన కళాకారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన పోరాటంలో ఎందరో కళాకారులు తమ సర్వస్వం కల్పోయారని గత ప్రభుత్వం కళాకారులకు అన్యాయం చేసిందని గత ప్రభుత్వం నెరవేర్చలేని కళాకారుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నెరవేర్చాలని ఈనెల 21 హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మ గౌరవ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పొశెట్టి కోరారు. అనంతరం జిల్లా కమిటిని ఏర్పాటు చేసి కమిటీలో హుస్నాబాద్ కు చెందిన సినీయర్ కళాకారులు నాదమునుల రామారావు కన్వీనర్ గా టివి రెడియో జానపద గాయకులు తెలంగాణ ఉద్యమ కారులు గడిపె మల్లేశ్‌ను జిల్లా కో-ఆర్డినేటర్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కళా పోషకులు ముఖ్య సలహాదారుగా చిట్టి గోపాల్ రెడ్డి దేవేందర్ రెడ్డి తిరుపతి రెడ్డి తో పాటు మీనయ్య సత్య నారాయణ వేల్పుల కనకయ్య నారోజు చంద్రమౌళి సత్యనారాయణ కరుణాకర్ జగదీశ్వర్ గొల్లపెల్లి వినోద్ కుమార్ కార్యవర్గ సభ్యులుగా యెలా పొశెట్టి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య మూడవ వర్ధింతి కార్యక్రమంలో పాల్గొన్న వి వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజు మడిపడిగే



నీలగిరి వార్త హైదరాబాద్:-

మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా హైటెక్స్ లో జరిగిన సంస్మరణ సభలో మీ వివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు , ఎం ఎం ను బిజినెస్ గ్రూప్ గ్రూప్ అధినేత రాజు మడిపడిగే పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మడిపడిగే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య రాజకీయాల్లో ఎక్కడ కూడా వివాదాలకు పోకుండా రాజకీయాలకు కొత్త విలువలు తీసుకొచ్చాడు అని. ఆర్యవైశ్యుల కీర్తిని విశ్వవ్యాప్తం చేశాడని అలాంటి నాయకుని మూడవ వర్ధంతి నిర్వహించుకోవడం గర్వకారణంగా ఉందని రాజు మడిపడిగే తెలియజేయడం జరిగింది.

# ఏసీబీకి చిక్కిన జిల్లా మార్కెటింగ్ డి.ఎం.శ్రీనివాస్

### ఒక నవంబర్ మాసంలోనే 70 మంది ఏసీబీకి చిక్కారు
### దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ కార్యాలయాలలో ఎంత అవినీతి చోటు చేసుకుంటుందో తెలుస్తుంది

నీలగిరి వార్త, నిజామాబాద్:



ఈ శాఖ ఆ శాఖ అనే తేడా లేదు.. ప్రభుత్వ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ప్రజల్ని లంచాలకు ఎగబడు తున్నారు. కిందిస్థాయి సిబ్బంది నుంచి ఉన్నత స్థాయి అధికారులు అవినీతికి పాల్పడి ఆస్తులు సంపాదించుకుం టున్నారు. ఇటీవల కొంతమంది ఏసీబీకి చిక్కిన అధికారుల ఆస్తులు వందల కోట్లపైనే ఉన్నాయంటే వారు ఏ విధంగా ఆస్తులు సంపాదించుకున్నారు ఒక్కసారి వారి అవినీతి ఎంత ఉందో తెలిసిపోతుంది. నిజామాబాద్ మున్సిపల్ రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అనిల్ అనే జూనియర్ అసిస్టెంట్ 100 కోట్లకు పైగా ఆస్తులు కూడా పెట్టుకున్నారు. ఏసీబీ అధికారులు ఆయన ఇంటిపై దాడి చేయగా నోట్ల కట్టలు , కట్టలు కట్టలుగా బయటపడ్డాయి. ఒక జూనియర్ అసిస్టెంట్ 100 కోట్ల ఆస్తులు ఆదాయం నుంచి సంపాదించుకున్నారంటే, ఉన్నత స్థాయి అధికారుల అవినీతి ఏ స్థాయిలో ఉంటుందో ఒక్కసారి ఆలోచించండి. ఏ పని చేయాలన్నా లంచాలు ముట్ట చెప్పాల్సిందే. ఒక నవంబర్ మాసంలోనే 70 మంది అవినీతిపరులు ఏసీబీకి చిక్కారంటే, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి ఏ స్థాయికి చేరిందో తెలిసిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయం దృష్టి పెట్టకుండా, ఒకరిపై ఒకరు రాజకీయపరంగా ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకుంటూ కాలం వెల్లదిస్తున్నారు తప్ప. ప్రజలకు సేవకులుగా ఉండవలసిన ప్రభుత్వ అధికారులు ప్రజల్ని పనుల కోసం కాసులు ఇస్తేనే పని చేసి పెడుతున్నారు అన్ని శాఖల అధికారులు అవినీతి వైపే దారి చూస్తున్నారు. జనవరి నుంచి నవంబర్ వరకు సుమారుగా 600 మంది అవినీతిపరులు ఏసీబీకి చిక్కారు. దీంట్లో కింది స్థాయి సిబ్బంది నుంచి మొదలుకొని ఉన్నత స్థాయి అధికారి వరకు ఉన్నారు. తాజాగా నిర్మల్ జిల్లా మార్కెటింగ్ డీఎం శ్రీనివాస్ లంచం తీసుకుంటూ బుధవారం ఏసీబీకి పట్టుబడ్డారు. రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. అలాగే ఆదిలాబాద్ లోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహిస్తున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య మూడవ వర్ధింతి కార్యక్రమం

### పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త




నీలగిరి వార్త హైదరాబాద్:-

మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా హైటెక్స్ లో జరిగిన సంస్మరణ సభలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ, ప్రస్తుత టీపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య నిబద్ధతకు మారుపేరని, ఒక ఆర్థిక శాఖ మంత్రిగా ,ఒక గవర్నర్గా, ఒక ముఖ్యమంత్రిగా ప్రతి పదవికి అలంకారం తీసుకొచ్చిన వ్యక్తి రోశయ్య అని ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలియజేయడం జరిగింది.

# విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు

### దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మంగళవారం శ్రీ చైతన్య కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ శివ ఓ విద్యార్థినికి అసభ్య మెసేజ్లు పెట్టడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు శ్రీ చైతన్య కళాశాల వద్ద వైస్ ప్రిన్సిపల్ శివ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మదీనాగూడ శ్రీ చైతన్య యజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. తాజాగా మంచిర్యాల జిల్లాలో ఏకంగా విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి తల్లిదండ్రులు దేహశుద్ధి చేస్తే ఘటన వెలుగు చూసింది. తల్లిదండ్రుల కంటే ముందుగా గురువుకు నమస్కరిస్తారు. గురువే తమకు భగవంతుడని ప్రార్థిస్తారు. అలాంటి గురువులే తమ కన్న బిడ్డల్లా చూసుకోవాల్సిన వారు విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, విద్యార్థిని పట్ల కొంతమంది ఉపాధ్యాయులు పట్టుకోలేని ప్రాంతంలో పట్టుకొని వారిని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థినిల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడడంతో వారిపై ఫోక్స్ కేస్ నమోదు జైలు పాలైన ఘటనలు వెలుగు చూసాం. తాజాగా మంచిర్యాలహాజీపుభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు సత్యనారాయణ. తల్లిదండ్రులకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు.. పాఠశాలకు వచ్చిన విద్యార్థినిల తల్లిదండ్రులను చూసి గోడ దూకి



పారిపోయిన ఉపాధ్యాయుడు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో ఉపాధ్యాయుడు సత్యనారాయణను చితక బాదిన తల్లిదండ్రులు.ఉపాధ్యాయునిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



# రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు ఠాకూర్

నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:-



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా ఈరోజు నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు ఠాకూర్ ముఖ్యమంత్రి ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్మోహను చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను కచ్చితంగా ఇంప్లిమెంట్ చేస్తుందని .అంతే కాకుండా రైతుల పక్షాన నాగిరెడ్డిపేట్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎల్లారెడ్డి శాసనసభ్యులను మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# మోసం చేసిన హొంగార్డును రిమాండ్ .. వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




వేములవాడ దేవస్థానంలో ఏఈ గా పనిచేసి రిటైర్డ్ అయినటువంటి ద్వారకా శేఖర్ దగ్గర వేములవాడకు చెందినటు వంటి హొం గార్డుగా పనిచేస్తున్నటు వంటి వద్ద అనూష అను వ్యక్తి తన భర్త ఆరోగ్యం బాగాలేదని అతని దగ్గర 3,50,000/- రూపాయలు అప్పుగా తీసుకున్నది. ఆరు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడంతో డబ్బుల గురించి అడిగితే ఆమె అతన్ని పెళ్లి చేసుకున్నదని తప్పుడు పెళ్లి పత్రిక మరియు మార్ఫింగ్ చేసిన ఫొటోలతో అసత్య ప్రచారం చేస్తూ ఐదు లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేసినది పరువు పోతుందని భయపడి అతడు ఐదు లక్షల రూపాయలు అనూషకు ఇచ్చినాడు కానీ మళ్ళీ ఆమె అలాగే బెదిరిస్తూ మళ్ళీ రెండు లక్షల రూపాయలు ఇవ్వమని బెదిరించింది దీనితో ద్వారకా శేఖర్ వేములవాడ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసు వారు కేసు నమోదు చేసి ఆమెను ఈరోజు రిమాండ్ కి పంపనయినది అని సీఐ వీరప్రసాద్ తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించి, సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 4.**

ముదిగోండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు.. ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ ను సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దు,జీవితాన్ని ఆగం చేసుకోవద్దు,తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తూ, విద్యతో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి... భవిష్యత్తు దిశా నిర్దేశం చేసేదే ఇంటర్ విద్య ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది..ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని, కళాశాల విద్యార్థుల కోసం రూ.1.50 లక్షల విలువచేసే టీవీని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అందజేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, బుల్లేట్ బాబు,వల్లూరి భద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్





**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 4.**

ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ భోజనం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో పేద విద్యార్థుల కోసం మెస్ చార్జీలను,కాస్మొటిక్ చార్జీలను పెంచిందన్నారు.పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తుందని వారు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకుని భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## అభివృద్ధి పనుల్లో పురోగతి అవసరం

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనులలో పురోగతి అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా వివిధ డివిజన్ లలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఏ ఈల వారిగా సమీక్షించిన మేయర్ పనులు కొనసాగే క్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను పరీక్షించి నిర్దేశిత నిర్మాణ ప్రమాణాలను పాటించేలా చూడాలని నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసేలా గుత్తేదారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈలు శ్రీనివాస్ మహేందర్ సంతోష్ బాబు డిఈలు కార్తీక్ రెడ్డి రవికిరణ్ కృష్ణమోహన్ శివానంద్ తో పాటు ఏఈలు డిబిలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కలిగించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ట్రైనీ ఐ. పి. ఎస్ మానాన్ భట్ ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ , ఎస్. ఐ నరేష్, ట్రైనీ ఎస్. ఐ సోనితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీల్లో రాణించిన పోలీస్ తనయుడు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీల్లో రాణించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే మడికొండలోని సిటి పోలీస్ శిక్షణా కేంద్రంలో శిక్షకుడిగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ తమిళ అనందం కుమారుడు సాయి వంశీ గత నెల నవంబర్ 7వ తేది నుండి పదవ తారీఖు వరకు గోవాలో నిర్వహించిన 24వ ఏఫ్.ఎస్.కె.ఏ వర్ల్డ్ కప్ కరాటే చాంఫియన్‌షిప్ పోటీల్లో సాయి వంశీ స్పారింగ్ విభాగంలో రజిత పతకం గెలుచుకోగా, కాటా విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకోని అంతర్జాతీయ కరాటే పోటీల్లో తన సత్తా చాటాడు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయములో సాయి వంశీని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ పిల్లలను క్రీడల్లో వున్న ఆసక్తి గమనించి వారిని ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిమచడంతో పాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## న్యూ లక్ష్మీపురంలో ఘనంగా నందినమ్మ పుట్టిన రోజు వేడుకలు

**వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు అరటి పండ్లు పంపిణీ**

**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 4 .**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ ఎదురుగా మహ్మద్ అజ్గర్, గ్రామ కాంగ్రెస్ కమిటీ,గ్రామ శాఖ పల్లెపొంగు రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలను పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ,టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు అనంతరం వృద్ధులకు, వికలాంగులకు,వితంతువులకు దుప్పట్లు,అరటి పండ్లు కేక్ పంచి పెట్టారు నందినమ్మ అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ కందిమల్ల వీరబాబు, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్, గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె పొంగు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు పోతురాజు, పురుషోత్తం మాజీ వార్డు మెంబర్ మారుతి వీరయ్య, ఎస్డి రఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకదాని చెన్నారావు, కొట్టే శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు కోరుట్ల పద్మ, కొట్టే శ్రీరాములు, గడ్డం బాబు, ఎస్డి నాగుల్ మీరా, మల్ల నరసింహా రావు, నజీర్, నాగచారి, వీరబాబు , పౌల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## బోన్ క్యాన్సర్‌తో విద్యార్థిని మృతి

**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 4.**



ముదిగొండ మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామానికి చెందిన చెన్నూరి స్పందన (17) (తండ్రి) దుర్గారావు 4 సంవత్సరాలుగా బోన్ క్యాన్సర్ తో పోరాడి నిన్న రాత్రి మరణించింది. తన ప్రాణాన్ని కాపాడటం కోసం మధ్య తరగతి కుటుంబం అయినా అప్పులు తెచ్చి పది లక్షలు ఖర్చు పెట్టినా కూతురి ప్రాణాలు కాపాడుకోలేకపో యామని తల్లీ తండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. స్పందన మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవం



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. ప్రజా పాలన విజయోత్సవా ల సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు నిర్వహిస్తున్న షెడ్యూల్ ప్రకారము ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 32 వ డివిజన్ ఎస్ ఆర్ తోట టు అంగన్వాడి కేంద్రం నందు సూపర్వైజర్ బత్తిని రమాదేవి గర్భిణీ ఆహ్వానము సి.బి ఈవెంట్ నిర్వహించి గర్భిణీ స్త్రీలు గర్భిణీగా ఉన్నప్పటినుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరంల వరకు పోషణ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవా లని, గర్భిణీ 180 ఐరన్ టాబ్లెట్లు రక్తహీనత నివా రణకు, గర్భిణీకి ,పుట్టబోయే బిడ్డకు ధనుర్వాతా నివా రణకు రెండు టీ సూదులు తీసుకోవటము, కనీసం నాలుగు సార్లు పరీక్షలు చేయించుకోవటంతో పాటు ఐరన్ కలి గిన నువ్వులు ,బెల్లము ,ఆకుకూరలు, పండ్లు పాలు, కూ రగాయలు మొదలగు ఆహార పదార్థాలు తీసుకొని ప్రతి గర్భిణీ మూడు కిలోల బరువు గల ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వలని కోరారు. ఈ కార్యక్రమానికి అంగన్వా టీచర్ సునీత, ఆయా శిరీష, అంగన్వాడి కేంద్ర పర్యవేక్షణ కమిటీ సభ్యులు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడుగా గెలుపొందిన దొంతగాని నాగరాజు

**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 4.**



ముదిగొండ మండలం యడవల్లి గ్రామం కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు దొంతగాని నాగరాజు ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గా 868ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.నాగరాజు విజయం పట్ల పలువురు కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. తన గెలుపుకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో దేవాలయలకు మహార్దశ

**మంత్రి కొండా సురేఖ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలను వైభవోపేతంగా తీర్చిదిద్దుతూనే, సామాన్య భక్తులకు దృష్టిలో పెట్టుకుని దేవాలయాల్లో కనీస సౌకర్యాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖగారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ సాధించిన వార్షిక ప్రగతి నివేదికను మంత్రి సురేఖ నేడు (డిసెంబర్ 4న) హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు.

నేడు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన సుదర్శన, గణపతి, నవగ్రహ చండీ హోమాల అనంతరం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి చేరుకున్న మంత్రి సురేఖకి వేదపండితులు ఆలయలాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, రీజనల్ జాయింగ్ కమిషనర్ రామ కృష్ణారావు, అడిషనల్ కమిషనర్స్ జ్యోతి, కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్లు అంబుజ, లావణ్య, అంజానారెడ్డి, రామాంజనేయులు, సంధ్యారాణి, బాలాజి, రాష్ట్ర ఈవోల సంఘం అధక్షుడు నరేందర్, ఆలయ ఈవో శ్రీనివాస శర్మ, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక పనులను పూర్తి చేసేందుకుగాను కట్టుదిట్టంగా కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తూ, దేవాలయాలను భక్తులకు సాంత్వనిచ్చే ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నదని తెలిపారు. సంవత్సర కాలంలో దేవాలయాల్లో పేరుకుపోయిన పెండిగింగ్ పనులను పూర్తి చేస్తూ, దేవాలయాల అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాలు, విశ్వాసాలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో ప్రధాన పండుగలైన సమ్మక్క, సారాలమ్మ జాతర, బోనాల జాతరను ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని మంత్రి తెలిపారు. తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతిగాంచిన సమ్మక్క-సారాలమ్మ జాతరను నిర్వహణకు గాను రూ.110.00 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఈ ఏడాది బోనాల నిర్వహణకు ప్రభుత్వం రూ. 20 కోట్లు వెచ్చింగా గత ఏడాది ప్రభుత్వం రూ. 15 వేల కోట్లను మాత్రమే వెచ్చించిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా దేవాదాయశాఖ కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా సామూహిక కార్తీకమాస దీపోత్సవాలను 2 నవంబర్ 2024 నుండి 1 డిసంబర్ 2024 వరకు ఈ వేడుకలను దేవాదాయ చేపట్టిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా ఉత్సవ కమిటీల ఏర్పాటుకు జీవో తేవడం జరిగింది. పండుగలు, జాతరల సందర్భాల్లో దేవాలయాల నిర్వహణ, భక్తులకు సౌకర్యాల కల్పన నిమిత్తం దేవాలయాల్లో 126 ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. 408 దేవాలయాలకు ట్రస్ట్ బోర్డులను ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది” అని మంత్రి సురేఖ తెలిపారు.దశాబ్దాలుగా పెండింగ్ లో వున్న 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు ప్రభుత్వం గ్రేడ్-%×× ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించి, వారి కలను నిజం చేసందని మంత్రి అన్నారు. ఈ సమయంలో వారు ఎంతో భావోద్వేగానికి గురైన తీరును తాను కళ్ళారా చూసానని తెలిపారు. అంతేకాకుండా 16 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత ఆలయ ఉద్యోగులందరికి బదిలీలు చేపట్టడంతో పాటు ప్రమోషన్లు కల్పించామని స్పష్టం చేశారు. భద్రాచలం,బాస ర మరియు అలంపూర్ జోగులాంబ దేవాలయాల్లో నదీ హారతి కార్యక్రమాన్ని దేదీప్యమానంగా చేపట్టామని మంత్రి తెలిపారు. దేవాదాయ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం పంచాయతీ రాజ్ శాఖకు చెందిన ఇందిరా మహిళా శక్తి గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని కుదర్చుకోవడం జరిగిందని తెలిపారు. పర్యాటక శాఖతో అనుసంధానమై 3 టెంపుల్ టూరిజం సర్క్యూట్‌లను తీర్చిదిద్దడం జరుగుతున్నదని మంత్రి స్పష్టం చేశారు. సిజిఎఫ్ నిధులతో రూ. 10.37 కోట్ల అంచనాలతో 25 పనులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. భక్తుల సౌకర్యాల నిమిత్తం ఐటి శాఖ ఆధ్వర్యంలో మీ సేవ, టి యాప్ ఫోలియో ద్వారా పలు సేవలను అందుబాటులోకి తెచ్చామని మంత్రి సురేఖ అన్నారు.దాదాపు రూ. 400 కోట్ల రూపాయలతో తో రాష్ట్రంసాలోని ప్రముఖ దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో దేవాలయ అభివృద్ధి పనులతో పాటు భక్తుల సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వచ్చే బ్రహ్మోత్సవాల వరకు యాదాద్రి దేవాలయ విమాన గోపురం పనులు పూర్తి చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. దేశంలోనే ఎత్తైన స్వర్ణ గోపురంగా యాదాద్రి దేవాలయం ఖ్యాతిగాంచనుందని మంత్రి సురేఖ అన్నారు. వేములవాడ, భద్రాచలం ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ లతో కట్టుదిట్టంగా ముందుకుపోతున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. భక్తుల నమ్మకాలు, విశ్వసాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా దేవాలయాలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

